పత్రికాప్రకటన కాకినాడ, 29.6.2019

ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య బోధన చేసినప్పుడే వారు ఉన్నత స్థానాలు అందిపుచ్చుకోగలరని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సూచించారు. శనివారంనాడు జిల్లా కలక్టరు చొల్లంగిపేట జియంపి బాలయోగి గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలక్టరు విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను వారికున్న సమస్యలను అడిగినప్పుడు ధైర్యంగా చెప్పాలని కలక్టరు మురళీధర్‌రెడ్డి సూచించారు. త్రాగునీరు సక్రమంగా అందుతుందా అన్న ప్రశ్నకు విద్యార్థులు త్రాగునీరుకు ఇబ్బందులున్నాయని, టాంక్స్ పాడైయ్యాని కలక్టరు తెలిపారు. కాయగూరలు, ఆకుకూరలు న్యూట్రిగార్డెన్స్ లో పెంచడం అలవాటు చేసుకోవాలని తద్వారా పండిన నాణ్యమైన కూరగాయలు తినడం వలన మంచి ఆరోగ్యం ఉంటుదన్నారు. కడియంకు చెందిన విజయకుమారి అనే విద్యార్థినిని గురుకుల పాఠశాలలో6వ తరగతిలో చేర్పించటానికి ఆమె తలిదండ్రులు తీసుకు రాగా ఎందుకు ఈ పాఠశాలలో చేర్పిస్తున్నారని కలక్టరు ప్రశ్నించగా ఇక్కడ విద్యాబోధన బాగుంటుందని వారు సమాధానమిచ్చారు. తల్లిదండ్రులు అప్పుడప్పుడు వచ్చి వారి పిల్లల యోగక్షేమాలు చూచి వెళ్లాలని కలక్టరు తెలిపారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు వైద్యులు వచ్చి వైద్య పరీక్షలు కూడా చేస్తారని కలక్టరు చెప్పారు. అనంతరం కలక్టరు డార్మెంటరీ, స్టోర్ రూమ్స్, మరుగుదొడ్లు, వాటర్ ట్యాంక్స్ పరిశీలించారు. పరిశుభ్రత, పారిశుద్యంనకు మెరుగైనచర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్‌స్‌కు ఆదేశాలులిచ్చారు. వాటర్ ట్యాంక్స్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడతామని కలక్టరు విద్యార్థుల వారి తల్లిదండ్రులకు తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.లక్ష్మికామేశ్వరిని విద్యార్థులు తెలిపిన సమస్యలు ఏవిధంగా పరిష్కరించాలో కలక్టరు సూచించారు.

( సమాచార శాఖచే జారీ)